# ఓటు పోటుతో డిపాజిట్లు గల్లంతు

-నేను, హరీష్‌లు అండగా ఉంటాం

-ఢిల్లీ గద్దల నుండి జాగ్రత్త

-ఎద్దు, ఎవుసం తెలువదు... క్లబ్బు పబ్బులే

-ఒర్రుడు తప్ప రఘునందన్‌రావు చేసిందేమీటి?

-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు

2 లో






# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 22 | నవంబర్ | 2023 | పేజీలు : 8


# హ్యాట్రిక్ సతీశ్‌దే

- మూడు ముక్కలు కాదు... మూడు దిక్కుల అభివృద్ధి
- నకలు కొట్టుడే కాంగ్రెస్ పని
- ఆరు గ్యారంటీలు దేవుడెరుగు... ఆరు నెలలకో ముఖ్యమంత్రి
- చేతల మనిషా..కోతలరాయుడా..?
- రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

హుస్నాబాద్/కోహెడ,నవంబర్ 21,(మనం న్యూస్)ః రాష్ట్రంలో సీఎంగా కేసీఆర్, హుస్నాబాద్‌లో ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ, అక్కనపేట, హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆయన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌లతో కలసి మంగళవారం రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌కు హుస్నాబాద్ సెంటిమెంట్ అని లక్ష్మీ నియోజకవర్గం అని ఎన్నికల ప్రచార సభను మిగతా 2లో..



# హామీల అమలులో బిఆర్ఎస్ విఫలం

- మాయమాటలతో గద్దెనెక్కిన రఘునందన్‌రావు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీల అమలు
- ఓటుతో బిఆర్ఎస్, బీజేపిలకు బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

3 లో





# సంస్కారం కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్

ఆరడుగులోడు ఏమీ పీకలేడు... పొట్టోడు ఏం పీకుతాడు

కేటీఆర్‌కు తగిన బుద్ధి చెప్తాం

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

2 లో

# ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం ఇంకెన్నాళ్లు

అవినీతి కుటుంబ పాలనను తరిమికొట్టాలి

మల్లన్న సాగర్ నిర్వాసితులను మోసం చేసిన కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలి

గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్

6 లో



# సంస్కారం కోల్పోయి మాట్లాడుతున్న కేటీఆర్

దుబ్బాక/చేగుంట, నవంబర్ 21, మనం న్యూస్: సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్‌కు త్వరలోనే తగిన బుద్ధి చెప్తామని దుబ్బాక ఎమ్మెల్యే, బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు మండిపడ్డారు. మంగళవారం చేగుంట మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మంత్రి కేటీఆర్‌పై ఫైర్ అయ్యారు. దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న తనపై సంస్కారం లేకుండా మాట్లాడుతున్న కేటీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడున్నాడని ప్రశ్నించారు. అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుగుతూ, బాసాండ్లు తోముకునే నువ్వు తండ్రి పేరు చెప్పుకొని గెలిచావని ఎద్దేవా చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడిన భాష సరికాదని, తనకు తల్లిదండ్రులు మంచి సంస్కారం నేర్పించారని, కానీ కేటీఆర్ వాడిన పదజాలాన్ని బట్టి ఇప్పుడు తాను కూడా మాట్లాడాల్సి వస్తుందన్నారు. 2001 నుండి 2007 ఉద్యమ సమయంలో లేని కేటీఆర్ ఉద్యమంలో పాల్గొన్న తనపై అవాకులు చవాకులు మాట్లాడడం తన సంస్కారానికి నిదర్శనమన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ ఇప్పుడు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. నీచమైన భాష మాట్లాడే మీ సంస్కారం దుబ్బాక ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీయడమే అవుతుందన్నారు. ఉప ఎన్నికల సందర్భంగా ఆరడుగుల బుల్లెట్ అంటూ వచ్చినోడు ఏమీ పీకలేదని మండిపడ్డారు. ఎన్నికలో నాపై సంస్కారం లేకుండా మాట్లాడిన పొట్టోడా నువ్వు ఏమీ పీకలేవని ధ్వజమెత్తారు. ఉప ఎన్నకల సందర్భంగా తన మేనిఫెస్టో చూచస్తూ ఉద్యోగ భృతి ఇవ్వలేదని పేర్కొన్న నువ్వు 2018 ఉప ఎన్నికల సందర్భంగా మీ అయ్య నవ్వు రాసిన మేనిఫెస్టో అమలు చేశారా అని ప్రశ్నించారు. ఎన్నిక కమిషన్‌కు సమర్పించిన మేనిఫెస్టోలో నిరుద్యోగులకు 3016ల నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కొనసాగింపు, ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల వరకు డబ్బు ఇస్తామన్న హామీలు నెరవేర్చలేదని, అలాంటి మీరు నన్ను ప్రశ్నించే హక్కులేదని మండిపడ్డారు. దుబ్బాక ఎన్నికల్లో గెలిచి నా సత్తా చూపెడుతానని, నువ్వు, మీ అయ్య ఇంటికి పోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు తీగల భూమలింగం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్, సీనియర్ నాయకులు వెంగళరావు, నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద్ కృష్ణ, మాజీ ఎంపిపి పాండు, మాజీ ఏఎంసి ఛైర్మన్ సుజాత, మహిళా మోర్చ అధ్యక్షురాలు లావణ్య, మాజీ సర్పంచ్‌లు నాగభూషణం, రఘువీరారావు, యువ మోర్చ మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ఓబిసి కార్యవర్గ సభ్యులు గణేష్, మాజీ ఎంపిటిసి హరిశంకర్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల శాఖ అధ్యక్షులు గిరి గౌడ్, ఉప సర్పంచ్‌లు రామచంద్రం, సీనియర్ నాయకులు బిక్షపతి, యాదగిరి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ సతీశ్‌దే

మొదటి పేజీ తరువాయి..

ఇక్కడే నుండే మొదలుపెడుతాడన్నారు. బీఆర్ఎస్ పాలనలో బావి దంగుత లేదు. .బోరు ఎండుతలేదన్నారు. హుస్నాబాద్ ప్రాంతమంతా సస్యశ్యామలం అయ్యిందన్నారు. రూ.23 కోట్లతో శనిగరం ప్రాజెక్టును మరమ్మతులు చేసుకున్నామని ఆయన తెలిపారు. మాటల మనిషి కావాల..చేతల మనిషి కావాలో ప్రజలే తెలుసుకోవాలన్నారు. సతీష్‌బాబు ఎక్కడ కూడా లంచం తీసుకోలేదని ఏవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే సహాయం చేసే మనస్తత్వం ఆయనది అన్నారు. ఇక్కడికి వచ్చిన కాంగ్రెస్ నాయకుడు కరీంనగర్‌లో మూడు సార్లు ప్రజలు ఓడగొడితే హుస్నాబాద్‌కు వచ్చిండు అన్నారు. ఇక్కడి హుస్నాబాద్ ప్రజలు చైతన్యవంతులని ఇక్కడ పొన్నం ఓడిపోవడం ఖాయమని అన్నారు. కోర్టుల్లో కేసులు వేసి గౌరవెల్లి ప్రాజెక్టు జరగకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ ఆయన విమర్శించారు. కేసీఆర్ గొంతులో పానం ఉన్నంత కాలం బోరు బావి కాడ మీటర్ పెట్టడు అని ఆయన తెలిపారు. నిర్మలా సీతారామన్ ఉన్నది బయటపెట్టారు. తెలంగాణ రైతులు మోటర్లకు మీటర్లు పెట్టలేదు కాబట్టి డబ్బులు ఇవ్వలేదంటున్నారు. మోటర్లకు మీటర్లు అని బీజేపి, మూడు గంటల కరెంట్ అని కాంగ్రెస్ అంటుందన్నారు. ప్రజలు ఎటువైపు ఉంటారో తెల్సుకోవాలన్నారు. ఆగం చేయడానికి ఎందరో వస్తారు మనం మోసపోవద్దు అన్నారు. గతంలో ఎంతో మంది వచ్చి వెళ్లారు ఈ ప్రాంతానికి నీళ్ల ఇవ్వలేదు, రోడ్లు ఇవ్వలేదన్నారు. కేసీఆర్ లేకపోతే కాళేశ్వరం ఉండేదా ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆరు గ్యారంటీలు ఉత్తవే అని ఆ ఆరు గ్యారంటీలు దేవుడెరుగు కానీ ఆరు నెలలకో ఓ ముఖ్యమంత్రి మారుతాడంటూ ఎద్దేవా చేసారు. కాంగ్రెస్ పార్టీ చెప్పె కల్లబొల్లి మాటలు





ప్రజలేవరూ నమ్మరని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రైతులకు రూ.14 వేల కోట్ల రైతు రుణమాఫీ జరిగిందని ఎలక్షన్ కమిషన్ నుండి అనుమతులు రాగానే మిగతా రైతులకు కూడా రుణమాఫీ చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు ఇప్పటికి రైతుబంధును 11 సార్లు ఇచ్చినమని, రూ.72 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రభుత్వం ఇచ్చిన భూములకు పట్టాలను అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వంద అబద్ధాలు ఆడి కుర్చీలో కూర్చోవాలి అనేది కాంగ్రెస్ తీరు అని కేవలం వాళ్లకు అధికారం మాత్రమే కావాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక లెక్క ఆగమైతమన్నారు. 10 హెచ్.పి.మోటర్ ఏవడు కొనిస్తడు అంటూ ఆయన ప్రశ్నించారు. విరామం లేకుండా కరెంటు ఇస్తున్న కేసీఆర్‌ను విరామం లేకుండా గెలిపియ్యాలన్నారు. హుస్నాబాద్ మూడు ముక్కలు అయ్యిందంటూ ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మూడు ముక్కలు కాదు మూడు దిక్కులు అభివృద్ధి జరిగిందని ఆయన స్పష్టం చేసారు. హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, ఎంపీపీలు కొక్కుల కీర్తి, లకావత్ మానస, మాలోతు లక్ష్మీ, జడ్పీటీసీలు నాగరాజు శ్యామల, భూక్య మంగ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ర శ్రీహరి, పేర్యాల రవీందర్‌రావు, కోహెడ ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, కోహెడ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పేర్యాల నవ్య, ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# ఓటు పోటుతో డిపాజిట్లు గల్లంతు

దౌల్తాబాద్, నవంబర్ 21, మనం న్యూస్: దుర్మార్గుల చేతిలో కత్తి పోట్లకు గురై నేడు మీ ముందు నిలబడ్డ బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఓటు అనే పోటుతోనే సమాధానం చెప్పాలని, డిసెంబర్ 03న జరగే కౌంటింగ్‌లో డబ్బాలు తెరిస్తే దుమ్ము రేగి కాంగ్రెస్, బీజేపీల డిపాజిట్లు గల్లంతు కావాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు అన్నారు. గాడిదలకు గడ్డేసి పాలు పిండుదామంటే ఎలా..? కత్తి బీజేపీకిచ్చి ప్రభాకర్‌రెడ్డిని యుద్ధం చేయమంటే ఎలా సాధ్యం... ఈ ఎన్నికల్లో కత్తి ప్రభాకర్‌రెడ్డికి ఇస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో కే.టి. రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికలొచ్చాయి కాబట్టి ఢిల్లీ గద్దలు తెలంగాణపై వాలుతున్నాయని, వారి నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతమంది షేర్‌లు, శంషేర్‌లు, బబ్బర్‌ఖాన్‌లు వచ్చినా భయపడమని, సింహం ఎప్పుడూ సింగిల్‌గానే వస్తుందన్నారు. గత ఉప ఎన్నికల్లో దొంగ మాటలతో గద్దెనెక్కిన రఘునందన్‌రావు ఒక్క హామీ అయినా నెరవేర్చారా అన్నారు. గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా ప్రస్తుతం గెలిచేందుకు మళ్లీ మోసం మాటలకు తెర తీశాడని, భూములు గుంజుకుంటామని ప్రచారం ప్రారంభించారన్నారు. భూములను గుంజుకోవడం కాదు, అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులను కల్పిస్తామని, ఇందులో ఎటువంటి సందేహమూ లేదన్నారు. 2014 ముందు కాంగ్రెస్ హయాంలో మనిషి చనిపోతే కనీసం స్నానం చేసేందుకు కూడా కరెంటు లేకుండాపాయే.



కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, ఎండిన చెర్లతో ఊర్లను వల్లకాడు చేసి మళ్లీ ఒక్క అవకాశమంటూ ముందుకు వస్తున్నారని, వారికి మళ్లా ఒక్క అవకాశం ఇచ్చి తప్పు చేస్తే 50 ఏండ్లు వెనక్కి వెళ్తామన్నారు. కరెంటు ఉంటలేదని మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డితో సహా నేతలంతా కరెంటు వైర్లు పట్టుకుంటే వస్తుందో లేదో తెలుస్తుందని, రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. రాహుల్, రేవంత్‌లకు ఎద్దు తెలువది, ఎవుసం తెలువది...



క్లబ్బులు, పబ్బులు మాత్రమే తెలుసు... రైతుబంధు దుబారా అని ఒకడు.. మూడు గంటల కరెంటు చాలని ఇంకొకడు, ధరణి వద్దంటూ మరొకడు మాట్లాడుతున్నారని, కొత్త సీసాలో పాత సారా తప్ప కాంగ్రెస్‌తో అయ్యేది లేదు పోయేది లేదన్నారు. వేయి ఓట్లతో కిందా మీద పడి గెలిచిన రఘునందన్‌రావు ఒర్రుడు తప్ప చేసిందేమిటని, ప్రత్యేక నిధులేవి అని ప్రశ్నించారు. ఓటర్లను అంగడి సరుకుగా చూస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు. ప్రభాకర్‌రెడ్డికి అండగా ఒక వైపు నేను, మరో వైపు హరీష్‌రావులు అన్నదమ్ముల్లా ఉంటామని, దుబ్బాక సమగ్రాభివృద్ధికి సహాయపడుతామన్నారు. ఈ రోడ్ షో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, కూర రఘోత్తంరెడ్డి, రణం శ్రీనివాస్ గౌడ్, రాధాకృష్ణశర్మ, తోట కమలాకర్‌రెడ్డి, తీపిరెడ్డి మహేష్‌రెడ్డి, చేపూరి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో బిఆర్ఎస్ విఫలం



మిరుదొడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః బిఆర్ఎస్ బీజేపి పార్టీల మాటలు దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి, జంగపల్లి అల్మాస్‌పూర్, మాదన్న పేట, గుర్రాలపల్లి, బేగంపేట, భూంపల్లి, రుద్రారం, ఖాజీపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తూతూ మంత్రంగా అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుం దన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి గద్దెనెక్కిన సీఎం కేసీఆర్ ఎక్కడో ఒక చోట ఇచ్చి రాష్ట్రమంతటా ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా మారిపోయిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో నాయకులు అవినీతిలో మునిగిపోయి కాంట్రాక్ట్‌లకు కక్కుర్తిపడి ప్రజల సొమ్ము కాజేశారన్నారు. కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం నిత్యావసర ధరలతోపాటు, ఇంధన ధరలు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. గత ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఇప్పటికైనా దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటుతో బీజేపి, బిఆర్ఎస్ పార్టీలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేసి న్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ గెలవగానే రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయల కానుకతోపాటు తులం బంగారం వంటి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. కాబట్టి దుబ్బాక నియోజకవర్గ ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు గ్రామాల్లో మహిళలు మంగళహారతులతో, బోనాలతో చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట స్వామి, అక్కపల్లి బాల్‌నర్సు, అశోక్, వెంకట్‌రెడ్డితోపాటు అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సకల సౌకర్యాలతో ముదిరాజ్ ఫంక్షన్ హాల్



సిద్దిపేట అర్బన్, నవంబర్ 21, మనం న్యూస్ః సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని టిహెచ్ఆర్ నగర్‌లో నిర్మించిన ముదిరాజ్ కన్వెన్షన్ ఏసి ఫంక్షన్ హాల్ సకల సౌకర్యాలతో అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ఫంక్షన్ హాల్ నిర్వహణ కమిటీ అధ్యక్షులు తుపాకుల బాల్‌రంగం తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేని విధంగా ముదిరాజ్‌లకు సబ్సిడీపై 50 శాతం తగ్గింపుతో కేవలం రూ.35 వేలకే శుభకార్యాలకు కిరాయికి ఇవ్వబడుతుందన్నారు. మిగతా వారికి ఇతర ఫంక్షన్ హాల్‌లతో పోల్చుకుంటే అతి తక్కువ ధరకు కిరాయికి ఇవ్వబ డుతుందని, ఇట్టి అవకాశాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండు ఎకరాల్లో ఏడు కోట్లతో విశాలమైన పారికంగ్ సదుపాయాలతో ఫంక్షన్ హాల్ నిర్మాణం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు బాల్‌రంగం, ప్రధాన కార్యదర్శి మేడికాయల వెంకటేశం, కార్యదర్శి ధర్మ ముదిరాజ్ క్యాషియర్ పిల్లి నారాయణ, సభ్యులు సిద్ధి రాములు, సంతోష్‌కుమార్, ముదిరాజ్ సంఘం నాయకులు ఏదుల నర్సింలు, వెంకన్న పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి



మిరుదొడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః విద్యుత్ షాక్ తగిలి ఓ రైతు మృతి చెందిన సంఘటన అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం భూంపల్లికి చెందిన బక్కి రాములు (50) తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి తన బర్రెలను తీసుకువెళ్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ నుండి బోరుబావికి వెళ్లే త్రీఫేస్ కరెంటు వైరు తెగి కింద పడడంతో వైరు కాలికి తగిలి రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

### -ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్



మిరుదొడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ అన్నారు. మంగళవారం ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు రాజమల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల భూపాల్, ప్రశాంత్, ప్రవీణ్, శ్రీనివాస్, పోచయ్య, రమేష్, లోకేష్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మత్స్యకార దినోత్సవం



మిరుదొడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మిరు దొడ్డి మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్, బాగులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం చేపపిల్లలను ఉచితంగా అందజేయడం వల్ల కార్మికులకు ఉపాధి లభించిందన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి, ధర్మారం ముదిరాజ్ సంఘ సభ్యులు, మత్స్యకారులు ఉన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బాగు శ్రీకాంత్ యాదవ్



నంగునూరు, నవంబర్ 21, మనం న్యూస్ః నంగునూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బాగు శ్రీకాంత్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపికృష్ణ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి. వాహబ్‌ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని మంగళవారం శ్రీకాంత్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త సైనికునిలా పని చేయాలని, కాంగ్రెస్ గెలుపులో కీలక భూమిక పోషించాలన్నారు. తనకు ఈ పదవి ఇచ్చిన వారికి, ఇందుకు కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు ఎనగందుల యాదగిరి, చెలికాని యాదగిరి, గాండ్ల రమేష్, రంగు అశోక్ గౌడ్, సాదుల పవన్, దాసరి కిషన్, అనరాజు నాగరాజు, దేవులపల్లి రాజు, జాప తిరుపతి, విక్రమ్‌రెడ్డి, దేవులపల్లి చింటు, గౌరబోయిన రాజు, దేవులపల్లి శ్రీకాంత్, శ్రీశైలంలు పాల్గొన్నారు.




## ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఒక్కరోజు వర్క్‌షాప్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 21, మనం న్యూస్ః సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రీసెంట్ ట్రెండ్స్ ఇన్ సిగ్నల్ అండ్ ఇమేజ్ ప్రాసెసింగ్ యూజింగ్ మ్యాట్ ల్యాబ్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.పి. రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థుల కు కెరియర్‌కు ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. డిజిటల్ ఇమేజ్ ప్రాసెసింగ్ టెక్నిక్, సిగ్నల్ అంశాలపై అవగాహన నిర్వహించామన్నారు. మ్యాట్ ల్యాబ్ అనేక అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడానికి, పరీక్షించడానికి అనువైన కంప్యూటింగ్ ప్లాట్ ఫారం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ రమణ, డాక్టర్ మల్లేశం, పరశురాములు, శ్రీనివాస్, రేణుక, రఘు తదితరులు పాల్గొన్నారు.



# దుబ్బాక గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే

## కేటీఆర్ రోడ్ షోకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

మిరుదొడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః దుబ్బాకలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మిరుదొడ్డి, అక్బర్‌పేట మండల శ్రేణులు అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ కేటీఆర్ రోడ్ షో సందర్భంగా మిరుదొడ్డి, అక్బర్‌పేట మండలాల పరిధిలోని ఆయా గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపి ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. గత ఉప ఎన్నికతోనే దుబ్బాక నియోజకవర్గ ప్రజలు మోసపోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకుల మాయమాటలు ప్రజలు





నమ్మవద్దని సూచించారు. కేవలం ప్రతిపక్ష నాయకులు వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో కుంభకోణాలు, రాష్ట్రం మొత్తం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు నేటికీ నియోజకవర్గ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఇప్పటికే గ్రామాల్లో తిరుగుతుంటే మా మద్ధతు బిఆర్ఎస్‌కే అంటూ ప్రజలు చెప్తున్నారన్నారు. ఈనెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాలతోపాటు ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

### ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి



సిద్దిపేట, నవంబర్ 21, మనం న్యూస్ ప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని త్రీ టౌన్ సిఐ భానుప్రకాష్ అన్నారు. సిపి ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిసినగండ్ల, మర్పడగ, దుద్దెడ గ్రామాలలో పోలీస్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని, ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 67100 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు, అభ్యర్థులు ప్రలోభ పెట్టినా భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశపెట్టిన సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తి సంవత్సరం జైలుశిక్ష

సిద్దిపేట, నవంబర్ 21, మనం న్యూస్ ప్రతినిధిః బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు సిపి శ్వేత తెలిపారు. సిపి తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన నేరస్తుడు మ్యాకల రమేష్ తహసీల్దార్ ముందు బైండోవర్ చేయగా సంవత్సరం వరకు బైండోవర్ నిబంధనలు అమలులో ఉన్నందున అట్టి నిబంధనలు ఉల్లంఘించిన నేరస్తున్ని మంగళవారం మర్కూక్ తహసీల్దార్ ముందు హాజరుపరచగా విచారణ జరిపి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు.

## బీజేపిని నమ్మే స్థితిలో ప్రజలు లేరు

### -ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్, నవంబర్ 21, మనం న్యూస్ః బీజేపి నాయకులు చెప్పే మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేసే బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతారని ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెరుకు అశోక్‌తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం కేసీఆర్‌తో మాత్రమే సాధ్మన్నారు. బీజేపిని కానీ, బీజేపి మేనిఫెస్టోను కానీ ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కులమతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయం చేసి లబ్ధి పొందాలని బీజేపి చూస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపి, కాంగ్రెస్‌లకు కనీస డిపాజిట్‌లు కూడా దక్కవన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### రైతు కో ఆర్డినేటర్, గ్రామశాఖ అధ్యక్షులు స్వాములపల్లి కనకచారి



కొమురవెల్లి, నవంబర్ 21, మనం న్యూస్ః బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ఈసారి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రైతు కో ఆర్డినేటర్, గ్రామశాఖ అధ్యక్షులు స్వాములపల్లి కనకచారి కోరారు. మంగళవారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బేడ బుడగ జంగాల కాలనీలో గడప గడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. పల్ల రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి నాగరాజు, బత్తిని శివ, దేశెట్టి లక్ష్మణ్, ముత్యం, పర్శరాములు గౌడ్, రమేష్, సార్ల సురేష్, విష్ణు, మండల బాబు, శంకరయ్య పాల్గొన్నారు.

## శబరిమలై స్వాములకు ఆర్టీసి అద్దె బస్సులు

సిద్దిపేట రూరల్, నవంబర్ 21, మనం న్యూస్ః సిద్దిపేట పరిసర ప్రాంతాల నుండి శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములకు సిద్దిపేట డిపో నుండి ప్రత్యేక అధునాతన సౌకర్యవంతమైన సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులను అద్దె ప్రాతిపదికన అతి తక్కువ ఛార్జీలతో అందించడం జరుగుతుందని సిద్దిపేట ఆర్టీసి డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారులకు అవసరాల నిమిత్తం సౌకర్యవంతంగా ఉండే విధంగా బస్సుల్లో తగిన ఏర్పాట్లు చేస్తామన్నారు. మార్గమధ్యంలో అన్ని తీర్థ స్థలాలు దర్శించుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అయ్యప్ప స్వామి భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అన్నదానం మహాదానం

### మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి



గజ్వేల్, నవంబర్ 21, మనం న్యూస్ః అన్నదానం మహాదానమని, ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం ద్వారా సాక్షాత్తు భగవంతునికి సేవ చేసిన పుణ్యం లభిస్తుందని మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని అంగడిపేట్ హనుమాన్ దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్‌కు లక్షకు పైగా మెజార్టీతో విజయం సాధించాలని కోరుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యానారాయణ, గోలి సంతోష్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సతోష్, కైలాస్ ప్రభాకర్, నోముల మహేందర్, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ ద్వారా ఫోన్ గుర్తింపు

### బాధితునికి అందించిన ఎస్ఐ నాగరాజు



కొమురవెల్లి, నవంబర్ 21, మనం న్యూస్ః పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఈఐఆర్ సాంకేతికత సహాయంతో గుర్తించి తిరిగి కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు బాధితుడికి అందించారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి తన ఫోన్‌ను మే 16వ తేదీన పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో నూతనంగా వచ్చిన సిఈఐఆర్ సాంకేతికత ఆధారంగా ఫోన్‌ను గుర్తించి సంబంధిత వ్యక్తి వద్ద నుండి తీసుకువచ్చి తిరిగి మంగళవారం రోజున బాధితుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్‌కు ఎస్ఐ నాగరాజు అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.



# కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

**-పదేళ్లలో బిఆర్ఎస్ దుబ్బాకకు చేసింది శూన్యం**

**-రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యం**

**-బిసిలను గుర్తించని బిఆర్ఎస్‌ను బొంద పెట్టాలి**

**-దుబ్బాక అసెంబ్లీ బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు**

దుబ్బాక/మిరుదొడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ ఎన్ని అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేశారో ప్రజలకు చెప్పాలని బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం రోజున దుబ్బాక మండలం బల్వంతాపూర్, చేగుంట మండలం గొల్లపల్లి, రాంపూర్, జీతారం తండా, రెడ్డిపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు సిద్దిపేట ఒక కన్ను, దుబ్బాక ఒక కన్ను అని ఉప ఎన్నికల్లో మాయమాటలు చెప్పిన హరీష్‌రావు దుబ్బాక నిధులను సిద్దిపేటకు తరలించుకుపోయాడన్నారు. ఇక్కడి ప్రజలంటే హరీష్‌రావుకు ప్రేమ లేదని, గరీబోళ్ల సంక్షేమం పట్ల బిఆర్ఎస్ పార్టీకి చిత్తశుద్ధి లేదన్నారు. గెలిచిన రెండున్నరేళ్లలోనే ధర్మారం నుండి దుంపలపల్లి మీదుగా బల్వంతాపూర్ వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రూ. 4 కోట్ల నిధులతో రోడ్డును వేయించానన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలిచి పది సంవత్సరాలైనా దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దుబ్బాక ప్రజలు తెలివైన వారని, ఏ నాయకుడు గెలిస్తే అభివృద్ధి జరుగుతుందో వారికి తెలుసన్నారు. 60 లక్షలున్న ముదిరాజ్‌లకు సీఎం కేసీఆర్ ఒక్క సీటు ఇవ్వలేదని, కానీ బీజేపి పార్టీ ముదిరాజ్‌లకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలోని ముదిరాజ్‌లందరూ ఏకమై బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టాలన్నారు. దేశంలోనే అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు దుబ్బాకలో మాత్రం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తాను గెలిచాకే దుబ్బాక నియోజకవర్గ నిధుల కోసం అసెంబ్లీలో ప్రశ్నించాకే దుబ్బాక నియోజవకర్గ రోడ్లన్నీ నూతన బిటి రోడ్లుగా వేయించడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు కొలువులు, రాష్ట్ర ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వని ప్రభుత్వం మనకు అవసరమా అన్నారు. బీజేపి పార్టీ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో ముందుకు వెళ్తుందని, కుల మతాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ముస్లిం మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం త్రిపుల్ తలాక్ బిల్లును ప్రవేశపెట్టిందని, దీన్నిబట్టే ముస్లింలకు బీజేపి వ్యతిరేకం కాదని తెలుస్తుందన్నారు. తాను గెలిచినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేశానని, ఈ మూడేళ్లలో దుబ్బాక అభివృద్ధి కోసం పాటుపడ్డానని, మరోసారి ఐదేళ్లు అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచుతానన్నారు. అనంతరం చేగుంట మండలానికి చెందిన మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ సందుగు స్వామి, మాజీ జెడ్పీటిసి ఆకుల సిద్ధిరాములు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రఘునందన్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. దుబ్బాక మండలం కమ్మరపల్లి గ్రామానికి చెందిన



లచ్చమ్మగారి రాజిరెడ్డి రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, బల్వంతాపూర్ సర్పంచ్ సొడు బాల్‌లక్ష్మి కిష్టయ్య, సంపంగి అశోక్, బూత్ అధ్యక్షులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

-మిరుదొడ్డిలో.... సిద్దిపేట ఒక కన్ను, దుబ్బాక ఒక కన్ను అనే మంత్రి హరీష్ నిధులన్నీ సిద్దిపేటకే తీసుకువెళ్లాడని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఆరోపించారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడేండ్లలో దుబ్బాక నియోజకవర్గ నిధులన్నీ సిద్దిపేటకు తరలించి దుబ్బాక నియోజకవర్గాన్ని గాలికి వదిలేశాడని ఆరోపించారు. రెండుసార్లు ఎమ్మెల్యే, ఎంపి, మంత్రిగా ఉండి శిథిలావస్థలో ఉన్న బస్టాండ్‌ను, శంకుస్థాపన చేసి వదిలేసిన ఆసుపత్రిని ఎందుకు నిర్మించలేకపోయారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తాను గెలిచిన మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంట్రాక్టర్ల అవతారమెత్తి డబ్బులు దండుకుంటున్నారన్నారు. తెలంగాణలో పూర్తిగా అవినీతి పాలన కొనసాగుతుందన్నారు.కల్వకుంట్ల కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుస్తానన్నారు. బీజేపి అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందుతాయన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకుఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల బీజేపి నాయకులు, కార్యకర్తలు, మోతె బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అవకాశమివ్వండి... అండగా ఉంటా

**-అరెస్టులకు భయపడ**

**-అడ్డుకోవాలని చూస్తే తస్మాత్ జాగ్రత్త**

**-బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చక్రధర్ గౌడ్**

సిద్దిపేట, నవంబర్ 21, మనం న్యూస్ ప్రతినిధిః ఒక్కసారి అవకాశం ఇవ్వండి, బడుగుల బతుకులు మార్చి చూపిస్తా అని బిఎస్పీ సిద్దిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చక్రధర్ గౌడ్ అన్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారంనాడు మందపల్లి, లింగారెడ్డిపల్లి, ఎన్సాన్‌పల్లి, తడకపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ అవ్వ పెట్టదు... అడుక్కు తిననివ్వదన్నట్టు బహుజనుల బతుకులు మార్చేందుకు దొరపై యుద్ధానికి సిద్ధమై మీ ముందుకు వస్తుంటే ప్రజాప్రతినిధుల రూపంలో ఉన్న నరకాసరులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, తాటాకు చప్పుళ్లకు ఎవ్వరూ భయపడరన్నారు. సొంత డబ్బులను కౌలు రైతుల కోసం ఖర్చు చేసిన, అబద్ధపు కేసులతో ఇబ్బందులు పడ్డా, కుటుంబానికి నష్టం కలిగినా మీ అందరున్నారనే ధైర్యంతో దొర అహంకారాన్ని దించేందుకు ముందుకు వచ్చా ఆశీర్వదించాలన్నారు. అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలను లక్షలు ఇచ్చి గుంజుకుంటున్నారని, ఇవ్వమని ఎవరైనా అంటే బెదిరించుడు, భయపెట్టుడు పరిపాటిగా మారిందని, 20 ఏళ్ల ఈ మోసాలకికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి అంటూ ప్రవేశపెట్టిన పథకాలు ఎంత మందికి అందాయని, కనీసం డబుల్ బెడ్‌రూమ్ పొందడానికి కూడా లక్ష రూపాయల లంచం అడుగుతున్నారన్నారు. చదువుకున్నాం.. కొలువులివ్వండి అంటే బర్లనిస్తాం, గొర్రెలనిస్తాం, చేపలిస్తామంటూ చిన్నచూపు చూస్తున్నారని, చదువుకున్న పోరగాండ్లు చేయాల్సింది కొలువులా, బర్లు, గొర్లు కాయడమా ఒక్కసారి ఆలోచించండి అన్నారు. అడ్డగోలుగా లిక్కర్ మాఫియాను



ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా మార్చారని, అభివృద్ధి అంటూ ఏమీ చేయకున్నా స్మశాన వాటికలు మాత్రం అందంగా కడుతున్నారన్నారు. అండగా మీరున్నారనే ధైర్యంతో దొర అహంకారాన్ని దించేందుకు ఏనుగు గుర్తుపై పోటీ చేస్తున్నా చంపుతా అని బెదిరింపులు వస్తున్నా .. భయపడేది లేదు.. అడ్డుకోవాలని చూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు.

# ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం ఇంకెన్నాళ్లు

గజ్వేల్, నవంబర్ 21, మనం న్యూస్ః రజాకార్ల పాలన నుండి విముక్తి పొందిన నాటి తెలంగాణ నేడు తిరిగి కల్వకుంట్ల కుటుంబ పాలనలో మరోసారి పోలీస్ రాజ్యం పాలవుతోందని గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గజ్వేల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ నాడు రజాకార్ల పాలనను తిప్పికొట్టాం, మొన్నటికి మొన్న ఆంధ్రోళ్ల పెతనాన్ని తరిమి కొట్టాం, నేడు కల్వకుంట్ల కుటుంబ సారథ్యంలోని పోలీస్ రాజ్యాన్ని వదిలించుకొని ప్రజాస్వామ్యం పాలన సాగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలోని ప్రతి ఒక్కరికి వైద్య ఖర్చుల నిమిత్తం లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందని, కానీ నేటికీ పలు కేంద్ర సంక్షేమ పథకాలను కేసీఆర్ తమ పథకాలుగా పేర్లు మార్చుకుంటూనే, మరికొన్ని పథకాలను రాష్ట్రంలో ప్రజలకు అందకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మీ అందరి ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే కేంద్రం నుండి వచ్చే నిధులన్నీ నేరుగా మన వద్దకే తెచ్చుకుందామన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను గద్దె దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అవినీతి, అరాచక కుటుంబ పాలనను తరిమికొట్టకపోతే భవిష్యత్ తరాలు అంధకారంలోకి వెళ్లే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను నేడు కేసీఆర్ తాగుబోతుల రాష్ట్రంగా, అప్పుల రాష్ట్రంగా మార్చివేసి ప్రజా ధనాన్ని పందికొక్కుల్లా దోచుకుతింటున్నారని మండిపడ్డారు. గత ఉప ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు కేసీఆర్ చెంప చెల్లుమనేలా ఫలితాన్నిచ్చారని, ఈసారి గజ్వేల్ ప్రజలు సైతం కేసీఆర్‌ను ఓడిస్తూ బిజేపి అంటే భయపడేలా బిఆర్ఎస్ నాయకులు వణికిపోయేలా కేసీఆర్ తిరిగి వెనక్కి చూడకుండా ఉండేలా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మల్లన్న సాగ ర్ నిర్మాణంలో ఇండ్లు, గ్రామం కోల్పోయిన వారందరికీ నేడు కనీస జ్ఞాపకాలు మిగిల్చలేదని, వారికి కనీస సౌకర్యాలు కూడా ఆర్ అండ్ ఆర్ కాలనీలో కరువయ్యాయన్నారు. కేసీఆర్ ఇచ్చిన మద్ధతు ధరతో రాష్ట్రంలో ఎక్కడా ఎకరం జాగా దొరకడం లేదని, మల్లన్న సాగర్ నిర్వాసితులను కేసీఆర్ పూర్తిగా మోసం చేశారని, ఆ మోసాన్ని ఓట్ల ద్వారా తిప్పి కొట్టాలన్నారు. బీజేపి అధికారంలోకి వస్తే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షల వరకు అయ్యే ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేసిందని, ఉద్యోగాలు లేక యువత కూలీ పనులు చేసుకుంటూ, మరికొందరు మద్యానికి బానిసై జీవితాలను నాశనం చేసుకున్నారని, దీనంతటికీ కేసీఆర్ చేతకాని ప్రజాపాలనే అన్నారు. కావున ప్రజలు ఈసారి జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలోనూ బీజేపి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## రాంపూర్‌లో 25న శివలింగ ప్రతిష్టా మహోత్సవం




చేర్యాల, నవంబర్ 21, మనం న్యూస్ః చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామంలో ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంఠ ఈ నెల 25న శివలింగ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి శెట్టి కవిత యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23వ తేదీ నుండి పూజా కార్యక్రమాలు జరుగుతాయని, ఇందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు.

## గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం



కొమురవెల్లి, నవంబర్ 21, మనం న్యూస్ః కొమురవెల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి వివరించారు. ఈ సందర్భంగా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటేసి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాములు చారి, యాదగిరి, బాబు, రవి, మల్లేశం, రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### -ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దు

### -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్

సంగారెడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, అధికారులు, కళాకారులు, యువత, విద్యార్థులు, ఆయా సంఘాల స్వచ్ఛంద సంస్థలతో మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు పెద్ద ఎత్తున ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును సద్వినియోగం చేసుకొని తమకు నచ్చి నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం వంటిదని, ఓటు మన హక్కును, ప్రజాస్వామ్యంలో గొప్ప ఘట్టం ఎన్నికలన్నారు. విద్యార్థులు, యువత తాము ఓటు వేయడంతోపాటు తమ ఇంట్లోని వారందరిచే ఓటు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ ఎస్పీ అశోక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు అమలు పట్ల హర్షం



బెజ్జంకి, నవంబర్ 21, మనం న్యూస్ః మానకొండూరు నియోజకవర్గంలో ఒకేసారి దళితంధు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ మానకొండూరు నియోజకవర్గంలో దళితులందరికీ దళితబంధు ప్రకటించడంతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి టపాకాయలుకాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జరిగిన ఆశీర్వాద సభలో అందరికీ ఒకేసారి దళితబంధు మంజూరు చేయడమే కాకుండా తానే స్వయంగా వచ్చి ఇస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షనీయమన్నారు. దళిత జాతి తరతరాలుగా దోపిడీకి, వివక్షతకు గురైందని, ఊర్ల నుండి వెలివేయబడ్డాయని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా పరిస్థితి అలాగే ఉండేదన్నారు. ఈ పథకం ఇప్పుడు దళిత కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఇందుకు కృషి చేసిన మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, సర్పంచ్‌లు కనగండ్ల రాజేశం, టేకు తిరుపతి, కర్రావుల సరోజన మల్లేశం, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల దేవదాసు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు, లింగాల బాబు, బిగుల్ల దుర్గ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న దుబ్బాకకు రానున్న రేవంత్‌రెడ్డి

### -కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



దుబ్బాక, నవంబర్ 21, మనం న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 23వ తేదీన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దుబ్బాకకు రానున్నారని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం దుబ్బాక పట్టణం మల్లాయపల్లి రోడ్డులోని సబ్‌స్టేషన్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్న సభా స్థలిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. ఈనెల 23న రేవంత్‌రెడ్డి రాకతో బీజేపి, బిఆర్ఎస్ పార్టీల్లో భయం పుట్టుకొస్తుందని, ఈసారి దుబ్బక గడ్డపై కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.కావున నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



సంగారెడ్డి, నవంబర్ 21, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మంగళవారం సాయంత్రం ఆయా జిల్లాల కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించిన నివేదికలను పంపడంలో అధికారులు జాప్యం చేయకుండా సకాలంలో అందించాలన్నారు. 80 ఏళ్ల నిండి, 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న వారికి ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. నూతన ఓటర్లకు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీపై నివేదిక అందించాలని, నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల




పంపిణీపై రివ్యూ నిర్వహించాలన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి అసెంబ్లీ పరిధిలో ఈవియం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అభ్యర్థుల నుండి సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నిర్ణీత గడువులో అనుమతులు జారీ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్, అడిషన్ కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కాంగ్రెస్ అభయ హస్తం

### -సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ



సిద్దిపేట, నవంబర్ 21, మనం న్యూస్ ప్రతినిధిః తొమ్మిదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అతలాకుతలమైందని కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన సాధ్యమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం లోని ఇర్కోడు, తోర్నాల, బచ్చాయిపల్లి, మాచాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కాంగ్రెస్‌కు ఓటేస్తే భవిష్యత్ బాగుంటుందని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని, కాంగ్రెస్‌తోనే ప్రతి యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయిని నర్సింహారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ గెలుపు తథ్యం

### కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజా మహేందర్



నిజాంపేట, నవంబర్ 21, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలే మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌ను గెలిపించుకుంటాయని జిల్లా ప్రధాన కార్యదర్శి పంజా మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం గడప గడపకు ఆరు గ్యారంటీ పథకాలపై వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారుతి, నసీరుద్దీన్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస ధనుంజయ్ పాల్గొన్నారు.

## కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని అంతమొందించాలి

### -మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్



చేర్యాల, నవంబర్ 21, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చిన కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని అంతమొందించాలని మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాలు, దళితబంధు, బిసిబంధు పేరు చెప్పి అధికారంలోకి వచ్చి దోచుకున్నాడని ఆరోపించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అవినీతి మార్గాలను తెరిచి ఈ ప్రాంతంలో దూర ప్రాంతాల వ్యక్తులను తీసుకువచ్చి అనేక మందిని ఓటర్ లిస్టులో నమోదు చేశారని, దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు రైతులకు రెండు పంటలకు రూ. 45 వేలు అదనంగా లాభం చేకూరేలా పంట మీద బోనస్, కౌలు రైతులను ఆదుకునే విధంగా ముందుకు సాగుతుందన్నారు. కావున ప్రజలంతా ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి బీజేపి అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్, భైరవభట్ల చక్రధర్, తోకల ఉమారాణి, బొంగోని సురేష్ గౌడ్, పోతుగంటి రామదాసు, కాసెట్టి పాండు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గామాతను దర్శించుకున్న నవీన్ మిట్టల్



పాపన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ః తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాతను ఐఏఎస్ నవీన్ మిట్టల్ మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ బాలా గౌడ్, ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆయనకు ఛైర్మన్, ఈఓలు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## దళితబంధు పేరుతో మోసం చేస్తున్న బిఆర్ఎస్



బెజ్జంకి, నవంబర్ 21, మనం న్యూస్ః మానకొండూరు నియోజకవర్గంలో దళితబంధు ఇస్తామని మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొంకటి రాములు, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ తిమ్మాపూర్ ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ హుజురాబాద్ తరహాలో మానకొండూరులో మళ్లీ రసమయి బాలకిషన్‌ను గెలిపిస్తే దళితబంధు ఇస్తాననని మరోసారి మానకొండూరు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నాడని ధ్వజమెత్తారు. ఇదంతా కేవలం ఎన్నికల వ్యూహంలో భాగమే అని, ఈ విషయాన్ని ప్రజలు గమనించి మేల్కొనాలన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మిమోసపోవద్దని సూచించారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం వంటివి ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని బిఆర్ఎస్ నెరవేర్చలేదన్నారు. కావున ప్రజలు ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణకు చేతి గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బండిపల్లి రాజు, బర్ల శంకర్, కొడముంజ బాబు, కర్రావుల సందీప్, గంగాధర రామచంద్రం పాల్గొన్నారు.



## అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలి

### -బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మారెడ్డి

పాపన్నపేట, నవంబర్ 21, మనం న్యూస్ః అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మంగళవారం పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్‌పేట, ఆరెపల్లి, కుర్తివాడ, దౌలాపూర్, మిన్పూర్ తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణను ముందంజలో నిలిపారన్నారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ నాయకులకు మెదక్ గుర్తుకు వస్తుందని, వారికి సరైన బుద్ధి చెప్పాలన్నారు. మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ఎస్పీ ఆఫీస్, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి, రైలు, రైతుల కోసం రైతుబంధు వంటి పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. కావున ప్రజలంతా ఈసారి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు.

## బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం సస్యశ్యామలం

### బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత



దుబ్బాక టౌన్, నవంబర్ 21, మనం న్యూస్ః దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందంటే దానికి కారణం సీఎం కేసీఆర్ ముందు చూపేనని, బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత అన్నారు. మంగళవారం దుబ్బాక మండలం ఆరెపల్లి, అచ్చుమాయపల్లి, పర్శరాంనగర్, కమ్మరపల్లి గ్రామాల్లో జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మతో కలిసి ఆమె ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే ప్రజలంతా మరోసారి కారు గుర్తుకు ఓటేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజకీయాల్లోకి రాకముందే కొత్త ప్రభాకర్‌రెడ్డి కేపీఆర్ ట్రసుట పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహించాడని, అలాంటి వ్యక్తి దుబ్బాక ఎమ్మెల్యేగా నేడు ప్రజల ముందుకు రావడం, మీ ఆశీస్సులతో గెలిచినట్లయితే ప్రజలకు మరింత సేవ చేస్తాడన్నారు. బీజేపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు మూడేళ్లలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కావున ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.






# అడుగడుగునా బ్రహ్మరథం

## ప్రజా నాయకునికే మా ఓటు అంటున్న ప్రజలు



సిద్దిపేట, నవంబర్ 21, మనం న్యూస్ ప్రతినిధిః ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడే నాయకునికే మా ఓటు అంటూ బిఆర్ఎస్ పార్టీకి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంగళవారం సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని 6, 7 వార్డులలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ కడవేర్గు రాజనర్సు వార్డు కౌన్సిలర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన పథకాలను, భవిష్యత్తులో అమలు చేయబోయే కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరించారు. అనంతరం రాజనర్సు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉండి ఏ సమయంలోనైనా ఆదుకునే నాయకుడు హరీష్‌రావుకు ఓటేయాలని కోరారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పట్టణాలు అభివృద్ధి చెందాయని, సిద్దిపేట దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ అమలు చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, వడ్లకొండ సాయికుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### -చిన్నకోడూరులో...

కాంగ్రెస్ పార్టీ కరోనాకంటే డేంజర్ అని జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అన్నారు. బిఆర్ఎస్ ప్రచారంలో భాగంగా ఇబ్రహీంనగర్, చంద్లాపూర్ గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు చిన్నకోడూరు మండలం బీడుబడ్డ భూములకు నిదర్శనంగా ఉండేదని, రైతుల కష్టాన్ని గుర్తించి బిఆర్ఎస్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే అందులో భాగంగా రంగనాయక సాగర్ నిర్మాణం కోసం మంత్రి హరీష్‌రావు అహర్నిశలు కృషి చేశారన్నారు. రైతులకు సాగునీరు, కరెంటు, ఎరువులు అందించడంతో ఎలాంటి కష్టం లేకుండా సంతోషంగా ఉన్నారన్నారు. చంద్లాపూర్ గ్రామం తమ కుటుంబ సభ్యులన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నెమలి సుభాష్, సురగోని చంద్రకళ రవి,ఎంపిటిసి కాసర్ల దుర్గారెడ్డి, వైస్ ఎంపిపి కీసరి పాపయ్య, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్‌లు సదానందం, కనకరాజు, బిఆర్ఎస్‌వై నాయకులు గుండెల్లి వేణు, బిఆర్ఎస్‌వి అధ్యక్షులు గుజ్జరాజు తదితరులు పాల్గొన్నారు.






### -నంగునూరులో....

నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్, మైసంపల్లి గ్రామాల్లో మంగళవారం మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపితో కలిసి జెడ్పిటిసి తడిసిన ఉమ, ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్యలు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావుకు లక్షా యాభై వేల మెజార్టీతో



గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిద్దిపేట జిల్లాను మంత్రి అభివృద్ధి చేశారని, ప్రజలు, గ్రామాల సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్న హరీష్‌రావుకు అండగా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, రామచంద్రారెడ్డి, కోల రమేష్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, రాజెల్లయ్య తదితరులు ఉన్నారు.అడుగడుగునా బ్రహ్మరథం



